మినీ కథ

# గుడ్ బై

ఎండ మండిపోతోంది

'ఎవరెస్టు డ్రింక్' షాపు దగ్గర సుగంధిపాలు తాగుతున్న సాట్ రాట్ కులాసా కబుర్లు చెప్పుకుంటున్నారు 'గోగో' గ్లాసులు ముఖాల్ని సగం మింగేశాయి 'లూజ్' లాగూలు గాలికి రెపరెపలాడుతున్నాయ్

వాళ్ళిద్దర్నీ చూసి తెలుగు కుర్రాళ్ళనుకున్నా, వాళ్ళ 'యాంకీ భాష వింటే అనుమానమొస్తుం దెవరికైనా! అలాంటి అనుమానంతోనే పాంథులు పక్కనుంచీ వెళ్తున్నారు వింతగా చూస్తున్నారుకానీ, వాళ్ళ కవేం పట్టలేదు

వాళ్ళిద్దరూ 'ఎంటర్ది డ్రాగన్'గురించి 'రన్నింగ్ కామెంటరీ'ఇచ్చుకుంటున్నారు ఉన్నట్లుండి వాళ్ళ దృష్టి నొక వ్యక్తి ఆకర్షించాడు

వీళ్ల చూస్తున్న వైపుకి అతను సైకిల్ క్యారియర్మీద చిన్న బొగ్గుల మూట కష్టంమీద ఎక్కిస్తున్నాడు

మాన నటి ఊర్వశి నటించిన సినిమా అసలు వొదల్ను' అని పరవశత్వంతో చెప్పేసుకుంటోంది సరోజాదేవి!

'ఆ నటి సిన్మా చూసొచ్చాక, ఆవిడగారు కట్టుకున్న చీర కొనిపెట్టమని నా ప్రాణం కొరికేస్తుంది అందుకే నా ప్రాణం సగంపోతోంది అందుకే యిలా వెదురు కర్రలా అయిపోయాను '

'చాల్లెండి మీరు మరీ చెప్తారు!' అని సిగ్గుపడిపోయింది-రాత్రికి చీరకట్టుకుని, అభినయించాల్సిన సిగ్గుని షాపులోనే రిహార్సిల్స్ చేస్తూ

సేల్స్మన్ చీరని పాక్చేసి ఒకసారి విచారంగా చూసుకున్నాడు పాకెట్ వేపు

పది సిన్మాల్లో ఫర్వాలేదుగా అవధుల మేరకుగా, అద్భుతంగా ఇంకా ఇంకాగా, నటించి, జీవించేసిన చీర పాకెట్ లోపల్నుంచి దుశ్శాసనుడి వేపు క్రోధంగా చూసింది 'వెధవా! ఎంత మాటకారి, మోసకారివిరా' అన్నట్టు

'పాకెట్ యిలా యివ్వండి' అని సరోజాదేవిగారు దుశ్శాసనుడిమీద పడి లాక్కోబోయింది

'అమ్మా! ఈ చీర మహత్యం మీకింకా చాలా చెప్పకండా వొదిలేశాను' అన్నాడు దుశ్శాసనుడు, పాకెట్ వెనక్కు లాక్కుంటూ,

'ఏవిటి?'

'ఈ చీర ఫ్యాషన్గా కట్టుకోవాలి మంచి నగలు వేసుకోవాలి లిప్స్టిక్ రాసుకోవాలి, హెయిర్ స్టయిల్ బావుండాలి అడుక్కుతినాలి

'ఏవిటి?' అని అంది సరోజాదేవిగారు షాక్ తిన్నట్టు!

'అవునమ్మ' అనబోయి 'సారీ మేడమ్ ఈ చీర మీ అభిమాన నటి ఒక సినిమాలో కట్టుకుంది' పుసుక్కుమన్నాడు

'అంటే?'

'ఈ చీర కట్టుకునే ఆమెగారు ఒక పూట నటించారు'-చీరని నొక్కి పలు

హేండిల్'కి రెండు పెద్ద సంచులు వేలాడుతున్నాయి ఒక దాంట్లోంచి కుంచె చీపురు తొంగిచూస్తోంది ఎలా గైతేనేం—బొగ్గుల బస్తాని జాగ్రత్తగా బంధించి, ఒకమాటు రుమలుతో చమట అద్దుకున్నాడు సైకిల్ స్టాండ్ తీసి ముందడుగు వేయబోతుండగా సాట్, రాట్ అమాంతం అతన్ని చుట్టేసి "హల్లో పాడ్! వాట్సాల్ దిస్?" అన్నారు తెల్లబోతూ! వాళ్ళ చూపులు చీపురుమీద, బొగ్గులబస్తామీదా ఉన్నాయి

మొదట ఉలిక్కిపడినా అంతలోనే సర్దుకున్నాడతను

"అయామ్ నో మోర్ పాడ్! అయామ్ పద్మనాభరావ్, ఏ రెస్పాన్సిబుల్ హజ్బెండ్ గుడ్‌బై" సైకిలెక్కాడు

'సాట్' అనబడే సత్యనారాయణ, 'రాట్' అనబడే రత్నాకరరావ్ మాటలు మరచి తమ పాత నేస్తం 'పాడ్' అనబడిన పద్మనాభరావ్ సైకిల్ మీద వెళ్ళిపోతూ— జనప్రవాహంలో సంలీనం కావడాన్ని వింతగా చూస్తూండిపోయారు

—కాటూరి రవీంద్ర త్రివిక్రమ్

---

కుతూ అన్నాడు దుశ్శాసనుడు

'అంటే ఇలాంటి చీర కట్టుకుందంటారా?'

'కాదమ్మా! ఇదేచీర కట్టుకుంది' అన్నాడు దుశ్శాసనుడు సంతోషంగా

'అంటే ఇదే చీర కట్టుకుంటే మీకెలా వచ్చింది తిరిగి?' అంది సరోజాదేవిగారు

'అసలు సంగతేమిటంటే, సినిమా షూటింగుకి చీర తీసుకెళ్తారు! ఆ షూటింగయిపోగానే మా చీరను మాకు రిటర్న్ చేసేస్తారు-మేం కొంత 'అద్దె' తీసుకుని, మిగతా డబ్బు నిర్మాతకిచ్చేస్తాం ఇలాంటి చీరల్ని-అంటే స్టార్స్ కట్టుకున్న చీర్ల గురించి ఆడాళ్లు, అభిమాన ప్రేక్షకస్త్రీలు పడి ఛస్తారంటే నమ్మండి! మీరు నిజంగా అదృష్టవంతులు, స్టార్‌గారు కట్టిన చీరగారిని కట్టుకోబోతున్నారు!' అని హసందంగా నవ్వాడు దుశ్శాసనుడు

సరోజ అతని చేతిలోంచి పేకట్‌ని తీసుకుంది ఓసారి పేకట్ లోపలవున్న చీరని వూహించుకుంది, సేల్స్‌మన్ దుశ్శాసనుడివేపు చూసింది

'నిజంగా మీరు అదృష్టవంతులండీ' అంటూనేవున్నాడు, సరోజాదేవి పేకెట్‌ని దుశ్శాసనుడి ముఖాన్నేసి కొట్టింది

'ఇడియట్! ఒక ఆడది కట్టివిడిచిన చీరను నాకిస్తావట్రా?' అని కాళికాదేవిలా అరిచింది

'అదికాదమ్మా! ఆమె మీ అభిమాన నటి అని "

'నోర్ముయ్ దొంగ చచ్చినోడా!' అని బడబడ బడబాగ్నిలా నిప్పులు కక్కేస్తూ గబగబ బయటకెళ్ళిపోయింది సరోజ!

అంతా చిత్రంగా వింటున్న రోజారావు సేల్స్‌మన్ దగ్గరగా జరిగాడు ఈయన తంతాడేమో,లేకగుండెచీల్చిరక్తం తాగేస్తాడేమోఅనిభయపడిపోయాడుదుశ్శాసనుడు

'మీరు చెప్పింది నిజమా?' అన్నాడు

'ని న్నిజమేనండి.'

'ఆ తారే కట్టివిడిచిందా?'

తలూపేడు దుశ్శాసనుడు.

రోజారావు గభ్భున పాకెట్ లాక్కుని డబ్బు అతని చేతిలో పడేసి తన షర్ట్ పైకెత్తి బొడ్డులో దోపుకుని ఏం ఎరగనట్టు బయటకు తాపీగా వెళ్ళిపోయాడు □